

# కేసీఆర్‌తోనే పల్లెల అభివృద్ధి

- అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పెనుబల్లి
- తక్కువ సమయంలో పెనుబల్లికి కోట్లాది రూపాయలు వెచ్చించిన ప్రభుత్వం



అన్ని హంగులతో ఏర్పాటు చేసిన వైకుంఠ ధామం

పెనుబల్లి, అక్టోబర్ 21: ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురై అభివృద్ధికి నోచుకోని పల్లెలు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయి. ఇందుకు ఉదాహరణగా పెనుబల్లి పంచాయతీ మారుపేరుగా నిలిచిందనడంలో అతిశయోక్తి లేదు.

కేసీఆర్ సర్కారు పల్లెల అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో ఎమ్మెల్యే సండ్ర సహకారంతో పంచాయతీ అభివృద్ధి ఉరుకులు, పరుగులు తీస్తున్నది. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పెనుబల్లి అభివృద్ధికి కోట్లాది రూపాయలను మంజూరు చేయించారు.


సీసీ రోడ్లు

ఇందులో 80 శాతం సీసీరోడ్ల నిర్మాణం పూర్తయ్యాయి. రూ.25 లక్షలతో ఎస్సీ కమ్యునిటీహాల్, రూ.40 లక్షల వ్యయంతో బీసీ కమ్యునిటీహాల్, రూ.75 లక్షల వ్యయంతో షాదీ ఖానా నిధులు మంజూరు చేయించారు. రూ.22 లక్షల వ్యయంతో రైతువేదిక నిర్మాణం చేపట్టారు. రూ.20 లక్షల వ్యయంతో పల్లెదవాఖాన నిర్మాణం పూర్తయింది. రూ.2.60 లక్షల వ్యయంతో డంపింగ్‌యార్డు, రూ.14 లక్షలతో వైకుంఠదామం నిర్మించగా వినియోగంలో ఉన్నాయి. 80 శాతం పూర్తయిన సీసీరోడ్లకు రూ.2 కోట్లు నిధులు వెచ్చించారు. క్రిస్టియన్ కమ్యునిటీ హాల్‌కు రూ.40 లక్షలు, ఆర్‌ఎంపీ కమ్యునిటీహాల్‌కు రూ.25 లక్షలు నిధులు వెచ్చించారు. పల్లె దవాఖానాకు రూ.2.50 లక్షలు నిధులు వెచ్చించి సుందరవనంగా తీర్చిదిద్దారు. గంగదేవిపాడు, పెనుబల్లి బ్రిడ్జి నిర్మాణానికి రూ.8.50 కోట్లు వెచ్చించి శంకుస్థాపన చేశారు.

## ఎమ్మెల్యే సండ్ర సహకారం మరువలేనిది



ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని పెనుబల్లి పంచాయతీ ఎమ్మెల్యే సండ్ర, ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలో కోట్లాది రూపాయలు వెచ్చించడం చాలా సంతోషకరం. పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా కేసీఆర్ సర్కారు పనిచేయడం వల్లనే ఇది సాధ్యమైంది. కేసీఆర్ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే సండ్రను పెనుబల్లి ప్రజలు ఎన్నటికీ మరువలేరు. యావత్ పెనుబల్లి ప్రజానీకం తరపున ప్రభుత్వానికి, ఎమ్మెల్యే సండ్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

– కోటిగిరి సుధాకర్‌బాబు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు

## తక్కువ సమయంలో అత్యంత అభివృద్ధి



తక్కువ సమయంలో పెనుబల్లి పంచాయతీలో ఎక్కువ అభివృద్ధి జరిగింది. ఈ అభివృద్ధి సాక్షాత్తు ప్రజలకు కళ్ల ముందు కనిపిస్తున్నది. ఎమ్మెల్యే సండ్ర కృషి మరువలేనిది. ముఖ్యమంత్రి కేసీఆర్ కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర అందించిన నిధులతో అభివృద్ధి జరగడం చాలా సంతోషకరంగా ఉంది. అభివృద్ధి అంటే ఇలా ఉంటది అన్నట్లుగా ప్రత్యక్షంగా చూపించిన ఎమ్మెల్యే సండ్రకు ప్రజలు ఎంతో రుణపడి ఉంటారు.

– తేజావత్ తావునాయక్, సర్పంచ్, పెనుబల్లి

# ధనలక్ష్మి అవతారంలో దుర్గామాత


రామలింగాపురంలో భక్తుల పూజలు, కరెన్సీనోట్లతో అమ్మవారికి అలంకరణ



కారేపల్లి, అక్టోబర్ 21 : దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలల్లో శనివారం ధనలక్ష్మీదేవీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. మెయిన్‌రోడ్‌లో పిల్లి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన మండపం వద్ద మహా అన్నదానాన్ని ఎస్సై రామారావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ శనివారం ప్రారంభించారు. కారేపల్లి క్రాస్‌రోడ్‌లో స్థానికుడు ఏపూరి లక్ష్మీనారాయణ లక్ష రూపాయల ఐదువందల కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. అదే విధంగా ఉసిరికాయలపల్లి, చీమలపాడు, తొడిదలగూడెం, కారేపల్లి శివాలయం, పెద్దమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

కారేపల్లి, అక్టోబర్ 21 : బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. గేట్‌కారేపల్లిలో సర్పంచ్ భూక్యా కల్పన ఆధ్వర్యంలో మహిళలు, చిన్నారులు తీరొక్క పూవులతో బతుకమ్మలను పేర్చి గ్రామంలో ఒక్క దగ్గరకు చేర్చి ఆడిపాడారు. బతుకమ్మలను స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కారేపల్లిక్రాస్‌రోడ్, విశ్వనాథపల్లి, మాదారం గ్రామాల్లో మహిళలు కోలాట నృత్యాలు చేశారు.


గేటు కారేపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

# విస్తృతంగా వాహన తనిఖీలు


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కారేపల్లి, అక్టోబర్ 21 : కారేపల్లిక్రాస్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద శనివారం పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. సీఐ బి.తిరుపతిరెడ్డి, కారేపల్లి, కామేపల్లి ఎస్సైలు పుష్పాల రామారావు, ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఖమ్మం–ఇల్లెందు ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను ఆపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నియమావళి ప్రకారం ఏవ్యక్తి వద్దనైనా రూ.50 వేల కంటే ఎక్కువ మొత్తంలో నగదు ఎటువంటి ఆధారాలు లేకుండా సీజ్ చేస్తామన్నారు. ఇప్పటి వరకు మూడు లక్షల 15 వేల రూపాయలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ శివ, కానిస్టేబుళ్లు హరి, వెంకటరామారావు, శ్రీను, సీతారాములు, హోంగార్డ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ నాయకుల పరామర్శ


నివాళి అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కారేపల్లి, అక్టోబర్ 21 : మండల పరిధిలోని భాగ్యనగర్‌తండాలో ఇటీవల చనిపోయిన లావుడ్యా శివ సంస్మరణ సభ శనివారం జరిగింది. బీఆర్‌ఎస్ నాయకులు శివ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సంత దేవాలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు అజ్మీరా వీరన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



కొణిజర్ల : మల్లుపల్లి, తుమ్మలపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

కొణిజర్ల, అక్టోబర్21: మల్లుపల్లి, తుమ్మలపల్లి, కొణిజర్ల, తనికెళ్ల, లక్ష్మీపురంతో పాటు, తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ గెలుపు కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైరాటౌన్, అక్టోబర్21 : నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు వార్డుల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా శనివారం ఇంటింటి ప్రచారంలో సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయాన్ని దండుగ అన్న నోళ్లతోనే పండుగ అని చూపించిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు.

వైరారూరల్, అక్టోబర్ 21 : సిరిపురం, రెబ్బవరం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. రాజన్న కాలనీ కాల్వ గొంది బజార్‌లో గల ఓటర్లను కలిసి కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ మ్యానిఫెస్టోను వివరించారు. మళ్లీ సీఎంగా కేసీఆర్ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.



వైరా రూరల్ : సిరిపురం, రెబ్బవరం గ్రామాల్లో మదన్‌లాల్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు